# GOVERNMENT DEGREE COLLEGE (Co-Ed), WANAPARTHY
## (Accredited with B++ grade by NAAC)






ఈనాడు
epaper.eenadu.net

# ఇంటింటా ఇన్నోవేటర్‌లో విద్యార్థి ప్రతిభ



రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినిని అభినందిస్తున్న ప్రిన్సిపల్ శ్రీనివాస్ తదితరులు

**వనపర్తి, న్యూస్‌టుడే:** తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని సానియా మీర్జా ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని కళాశాల ప్రధానాచార్యుడు శ్రీనివాస్ చెప్పారు. ప్రపంచ ఆవిష్కరణల దినోత్సవం సందర్భంగా ఏప్రిల్ 21న రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ కళాశాలల్లో 'నూతన సమస్యలు, సవాళ్లకు నూతన పరిష్కార మార్గాలు, ఆవిష్కరణల ఆవశ్యకత'పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కళాశాలలో బీఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతున్న సానియామీర్జా ఉత్తమ ప్రతిభతో రాష్ట్రస్థాయికి ఎంపికవడంపై బుధవారం కళాశాల ప్రధానాచార్యుడు, ఉపప్రధానాచార్యుడు రమేష్, అధ్యాపకులు రామ ఓబులేసు, ఉమా, దాంసింగ్ తదితరులు అభినందించారు.

Date : 26/05/2022 EditionName :
TELANGANA( WANAPARTHY ) PageNo :